


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
శనివారం జూలై 13, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం – గ్రీష్మ ఋతువుఆషాఢ మాసం – శుక్ల పక్షం
తిథి : సప్తమి మ12.19 వరకువారం : శనివారం
(స్థిరవాసరే)నక్షత్రం : హస్త సా5.31 వరకు
యోగం : శివం తె5.20 వరకు
కరణం : వణిజ మ12.19 వరకు
తదుపరి విష్టి రా1.15 వరకు
: 02.19 – 4.05దుర్ముహూర్తము : ఉ5.35 – 7.19
యమగండ/కేతుకాలం : మ1.30 – 3.00
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 267 వైఎస్ఆర్/కడప శనివారం 13 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 267 YSR/KADAPA Saturday, 13 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# మమ్మల్ని అలుసుగా తీసుకోవద్దు..:

## మోదీ-పుతిన్ భేటీపై అమెరికా వ్యాఖ్యలు



దిల్లీ: జులై 12. (తరణం బ్యూరో) ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల రెండు రోజుల పాటు రష్యా లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ సంక్షోభం, నాటో సదస్సు వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.మోదీ–పుతిన్) భేటీపై అమెరికా ఒకింత అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్‌లోని అగ్రరాజ్య దౌత్యవేత్త ఎరిక్ గార్సెట్టి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా–భారత్‌బంధం లోతైనదని, అయితే దాన్ని అలుసుగా తీసుకొనేంత కాదని అనడం గమనార్హం.దిల్లీలో జరిగిన ఓ రక్షణ సదస్సులో గార్సెట్టి ఈ వ్యాఖ్యలు చేశారు. ''భారత్ ) గురించి నాకు తెలుసు. వ్యూహాత్మక విషయాల్లో స్వేచ్ఛాయుత నిర్ణయాలు తీసుకునేందుకు న్యూదిల్లీ ఇష్టపడుతుందని తెలుసు. దానికి మేం పూర్తి గౌరవమిస్తాం. కానీ.. ఘర్షణల వేళ వ్యూహాత్మక స్వేచ్ఛ అనేది ఏదీ ఉండదు. సంక్షోభ సమయాల్లో ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. క్లిష్ట పరిస్థితుల్లో పరస్పరం అండగా ఉండాలి. భారత్–అమెరికా మధ్య సంబంధాలు విస్తృతమైనవి, లోతైనవే.. కానీ ఆ బంధాన్ని అలుసుగా తీసుకోవద్దు'' అని గార్సెట్టి ) అన్నారు.మళ్లీ పొరబడిన బైడెన్.. ఈసారి ఏమన్నారంటే..!''యుద్ధం ఎవరికీ దూరం కాదు. శాంతివైపు మనం నిలబడ్డామంటే అది కేవలం మాటల వరకు మాత్రమే పరిమితం కాకూడదు. శాంతియుత నియమాలను పాటించని వారి తంత్రాలను అడ్డుకునేలా కచ్చితమైన చర్యలు కూడా తీసుకోవాలి. ఎందుకంటే ఈ రోజుల్లో ముప్పును ఒంటరిగా ఎదుర్కోవడం అనేది సాధ్యం కాదు. మన బంధాన్ని గౌరవిస్తూ ప్రపంచశాంతి కోసం సమష్టి చర్యలు చేపట్టాలి'' అని అమెరికా దౌత్యవేత్త వ్యాఖ్యానించారు.మాస్కోలో మోదీ పుతిన్ భేటీ అయిన సమయంలోనూ అమెరికా దీనిపై స్పందించిన సంగతి తెలిసిందే. రష్యా )తో భారత్ సన్నిహిత సంబంధాలు కొనసాగించడంపై ఆందోళనలు ఉన్నప్పటికీ.. భారత్‌తో తమ వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుందని అగ్రరాజ్యం స్పష్టం చేసింది. అయితే నాటో శిఖరాగ్ర సదస్సు వేళ మోదీ మాస్కో వెళ్లడంపై బైడెన్ యంత్రాంగంలోని పలువురు సీనియర్ అధికారులు పెదవి విరిచినట్లు సమాచారం

# వాట్సప్ బ్లాక్ అవుతోంది.. సమస్యలను మెయిల్ చేయండి:

## మంత్రి నారా లోకేశ్




అమరావతి: జులై 12. (తరణం బ్యూరో) ప్రజాసమస్యలు, వినతులను ఇకనుంచి కు మెయిల్ చేయాలని విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు.వాటిని తానే పరిశీలించి పరిష్కరిస్తానని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ''నా వాట్సప్ ఖాతా తరచూ బ్లాక్ అవుతోంది. అందుకే నా వ్యక్తిగత ఈ మెయిల్ అడ్రస్‌ను ఇస్తున్నాను. సాయం కోసం వచ్చే ప్రజల కోసం నా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి'' అని లోకేశ్ పేర్కొన్నారు.పేరు, ఊరు, మొబైల్ నంబరు, మెయిల్ ఐడీ, సమస్య, ఏ సాయం కోరుతున్నారో వినతుల్లో పేర్కొనాలని సూచించారు. లోకేశ్ ఇప్పటికే ఉ

.lokesh@ap.gov.in

ఉండవల్లిలోని నివాసంలో రోజూ 'ప్రజాదర్బార్' నిర్వహిస్తూ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. ఇకపై మెయిల్ ద్వారా కూడా ప్రజల ఇబ్బందులను తెలుసుకొని, పరిష్కరించనున్నారు. లోకేశ్ వాట్సప్ ఖాతా 'బిజినెస్ ఎకౌంట్' కావడంతో తెలియని ఫోన్ నంబర్ల నుంచి పెద్దఎత్తున సందేశాలు వస్తుంటే తరచూ బ్లాక్ అవుతోంది.

# కేజ్రీవాల్‌కు ఊరట.. మధ్యంతర బెయిల్ మంజూరుచేసిన సుప్రీం



దిల్లీ: జులై 12. (తరణం బ్యూరో)మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.ఈ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. అయితే, బెయిల్ లభించినా సీబీఐ కేసులో అరెస్టయినందున ఆయన తిహాడ్ జైల్లోనే ఉండనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఏప్రిల్ 9న దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈడీ, సీఎం తరఫు వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనం మే 17న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయన మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. ఈసందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సీఎం బాధ్యతల నుంచి వైదొలిగే విషయంలో కోర్టు ఎలాంటి ఆదేశాలివ్వట్లేదని తెలిపింది. 'ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిగా ఆయన ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. అరెస్టు చేశారు కాబట్టి సీఎం ) పదవి నుంచి దిగిపోవాలా లేదా అన్న నిర్ణయం ఆయనదే'' అని కోర్టు వెల్లడించింది. ఇక, కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారంలో ఈడీ అధికారాలు, పాలసీపై కోర్టు కొన్ని ప్రశ్నలు సంధించింది. అనంతరం సీఎం పిటిషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది.కంగన 'ఆధార్ కార్డ్' డిమాండ్‌పై విపక్షాల విమర్శలుమద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు దిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసిందికానీ, దీనిపై ఈడ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరుసటి రోజే దిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఆ తర్వాత ఇదే వ్యవహారానికి సంబంధించిన సీబీఐ కేసులోనూ కేజ్రీవాల) అరెస్టయ్యారు. జూన్ 27 నుంచి సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

# అనంత్-రాధిక పెళ్లికి ప్రధాని మోదీ!



ముంబై జులై 12 తరణం విలేఖరిఅనంత్–రాధిక పెళ్లికి ప్రధాని మోదీ!రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ–రాధికా మర్చంట్‌ల వివాహం శుక్రవారం ముంబైలో జరుగనుంది. ప్రపంచ కుబేరుడు అంబానీ ఇంట పెళ్లి కావడంతో దేశ, విదేశాల నుంచి అతిరథ మహరథులంతా రానున్నారు. ఇక అనంత్–రాధిక వివాహానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు అవుతున్నట్లు తెలుస్తోంది. మోదీతో పాటు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, శివరాజ్ సింగ్ చౌహాన్, రాజ్‌నాథ్ సింగ్, మమతా బెనర్జీ, యోగి ఆదిత్యనాథ్, ఎంకే స్టాలిన్ కూడా హాజరుకానున్నారు.

# ఏపీ సేద్యానికి అంతర్జాతీయ గుల్బెంకియన్ అవార్డు




ఇంటర్నెట్ డెస్క్: జులై 12. (తరణం బ్యూరో)అంతర్జాతీయ వేదికగా ఆంధ్రప్రదేశ్ సేద్యానికి అరుదైన గుర్తింపు లభించింది. ఈ ఏడాదికి గానూ ప్రతిష్ఠాత్మక 'గుల్బెంకియన్ అవార్డు ఏపీ సమాఖ్య ప్రకృతి వ్యవసాయానికి వరించింది.ఒక శాస్త్రవేత్త, మరో సంస్థతో కలిసి ఏపీసీఎన్ఎఫ్ ఈ పురస్కారాన్ని దక్కించుకుంది.పోర్చుగల్‌లోని లిస్బన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి.విజయ్‌కుమార్, మహిళా రైతు నాగేంద్రమ్మ నెట్టం ఈ పురస్కారాన్ని అందుకున్నారు. భారత సంతతి అమెరికన్ శాస్త్రవేత్త రతన్‌లాల్, ఈజిప్టుకు చెందిన సెకెమ్ స్వచ్ఛందసంస్థకూ అవార్డు లభించింది. ఈ పురస్కారం కింద ఇచ్చే ఒక మిలియన్ యూరోల నగదు బహుమతిని ముగ్గురు విజేతలకు సమానంగా పంచనున్నారు. 117 దేశాల నుంచి వచ్చిన 181 నామినేషన్లతో పోటీపడి ఏపీసీఎన్ఎఫ్ ఈ అవార్డు దక్కించుకుంది.2016లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీసీఎన్ఎఫ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. దీనికింద సన్నకారు రైతులు రసాయన ఆధారిత వ్యవసాయం నుంచి సహజ పద్ధతుల్లో సేద్యం చేసేలా రైతు సాధికార సంస్థ కృషి చేస్తోంది. సేంద్రియ విధానంలో తయారుచేసిన ఎరువును ఉపయోగించడం, దేశీయ విత్తనాలు తిరిగి ప్రవేశపెట్టడం, పంటల వైవిధ్యీకరణ, నేల సారాన్ని కాపాడుతూ సాగు చేయడం వంటి వాటిని ఇది ప్రోత్సహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలమంది రైతులు, ముఖ్యంగా మహిళా రైతులతో కలిసి 5లక్షల హెక్టార్లలో ఈ సంస్థ ప్రకృతి సేద్యం చేస్తోంది.గుల్బెంకియన్ ఫౌండేషన్‌ను 2020లో ఏర్పాటుచేశారు. అప్పటినుంచి మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్న పర్యావరణ మార్పులు, జీవవైవిధ్య నష్టాలు వంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలకు ఏటా ఈ అవార్డులు అందిస్తున్నారు.

# పిఠాపురం నుంచే 'ఎస్ఎల్ఆర్ఎం' ప్రారంభిస్తాం:

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి: జులై 12. (తరణం బ్యూరో)గత ప్రభుత్వం వ్యవస్థను నిర్వీర్యం చేసిందని.. రాష్ట్రంలోని పంచాయతీల్లో ఎక్కడా డబ్బులు లేవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.తాడేపల్లిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయానికి ఆయన వచ్చారు. తొలిసారి కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ సీఎంకు అధికారులు ఘనస్వాగతం పలికారు. సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌పై ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పవన్ తిలకించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ''సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లాలి. జలం మనకు పూజ్యనీయం. అది కాలుష్యం కాకుండా కాపాడుకోవాలి. ప్రస్తుతం ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇబ్బందులు వస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల ఆవులు చనిపోవడం బాధగా ఉంది. చెత్తను రీసైక్లింగ్ చేసి పంచాయతీలు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలి. ఎస్ఎల్ఆర్ఎంను తొలుత పిఠాపురం నుంచే ప్రారంభిస్తాం. వేస్ట్ మేనేజ్‌మెంట్, పరిశుభ్రతను ప్రజలు బాధ్యతగా తీసుకోవాలి. ఒక్కో పంచాయతీలో చెత్త సేకరించి సంపద సృష్టించే ప్రయత్నం చేస్తాం. చెత్తతో ఏటా రూ. 2,643 కోట్ల ఆదాయం తీసుకు రావచ్చు. రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు వీలవుతుంది. ఒక్క రోజులో పంచాయతీల దుస్థితిని మార్చలేం. మార్పు తెచ్చేందుకు కొంత సమయం పడుతుంది'' అని పవన్ వ్యాఖ్యానించారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడుకోండి

## మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి




లక్కిరెడ్డిపల్లి జూలై 12 తరణం విలేఖరిద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలలో జరిగే ఆకస్మాత్తుక విపత్తును నివారించవచ్చని రవాణా శాఖ మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాలలో రక్షణకు హెల్మెట్ ధారణ తప్పనిసరి, హెల్మెట్ ధరించడం వలన వచ్చే ప్రయోజనాలను వివరించారు, ప్రతి ద్విచక్ర వాహనదారుడు వాహనాలు నడుపుటలో తన ప్రాణాలతో పాటు కుటుంబ సభ్యులను గమనంలో పెట్టుకొని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి శాకాంబరి అలంకరణ



నెల్లూరు జూలై 12(తరణం బ్యూరో )సైదాపురంలో వెలసియున్న శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారు శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో మహిళలు విరివిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉభయ దాతలుగా శిరీషా నాయుడు, ముప్పాళ్ళ శ్రీనివాసులు రెడ్డి,సునీత, మోహిత్ రెడ్డి, నంద కిషోర్ వ్యవహరించారు.

# మోడెం నారాయణ జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నవితరణ.

## మోడెం శ్రీనివాసరావు, మోడెం శివప్రసాద్.



మదనపల్లె జులై 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :స్వర్గీయ మోడెం నారాయణ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం వారి కుమారులు మోడెం శ్రీనివాస రావు (సాయి విద్యానికేతన్ హైస్కూల్, మదనపల్లి),మోడం శివ ప్రసాద్ (తపస్య అకాడమీ కలికిరి)లు శుక్రవారం ఆనంద నిలయంలోని వృద్ధులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా మోడెం శ్రీనివాసరావు, శివ ప్రసాద్ లు మాట్లాడుతూ తండ్రి త తమ మధ్య భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా మాతోనే ఉంటాయన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఆనంద నిలయంలోని వృద్ధులకు భోజన వసతి కల్పించడం ఆనందంగా ఉ ందన్నారు. నిరాదరణకు గురైన పండుటాకుల అలనా పాలనా చూస్తున్న ఆనంద నిలయం నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఆనంద నిలయం నిర్వాహకులు మాట్లాడుతూ మోడెం నారాయణ జ్ఞాపకార్థం వృద్ధులకు ఒక పూట భోజనం ఏర్పాటు చేసిన ఆయన కుమారులు శ్రీనివాసరావు,శివ ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా వృద్ధులు భోజనం చేయడానికి స్టూల్స్ పెట్టుకుని ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లగా 6 భోజనం టేబుల్స్ అందజేస్తామని హామీ ఇచ్చారు. వారికి ఆనంద నిలయం తరఫున కృతజ్ఞతలు చెప్పారు.

# కార్మికనాయకునిపై దాడికిపాల్పడిన ప్రశాంత్ ను అరెస్ట్ చేయాలి

## -అవినీతి ప్రసాద్ ను సస్పెండ్ చేయాలి.
## -సిఐటియు డిమాండ్.




కడప, చిన్న చౌక్, జులై-12-(తరణం విలేఖరి)-ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో, కార్మిక నాయకులపై దాడికి పాల్పడిన ప్రశాంత్ ను అరెస్ట్ చేసి, కార్మికుల కు ఇవ్వాల్సిన డబ్బులు కాజేసి, అత్యంత అవినీతికి పాల్పడుతున్న శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ను తక్షణం సస్పెండ్ చేయాలని, కడప సి ఐ టి యు సి నగర అధ్యక్ష, కార్యదర్శులు పి చంద్రారెడ్డి, పి వెంకటసుబ్బయ్యలు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ఇటీవల ప్రొద్దుటూరులో ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులు ఎవరి డ్యూటీ వారు చేయాలనే ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. ఈ ఆదేశాలు అవినీతి ప్రసాద్ కు వారి కుమారుడైన ప్రశాంత్ కు అవినీతికి అవకాశాలు లేకుండా పోతుందనే భయంతో కార్మిక నాయకులపై దాడులకు పాల్గొనడం దుర్మార్గమని తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటిలో ప్రసాద్ అంటే అవినీతి, అవినీతి అంటే ప్రసాదని అంటున్నారని ఆరోపించారు . ప్రసాదు, వారి కొడుకు ప్రశాంత్ ప్రొద్దుటూరు మున్సిపాలిటీని శాసిస్తున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలపై కార్మిక నాయకులు అడిగితే, ప్రశ్నిస్తే ప్రసాద్ బెదిరింపులకు దిగుతున్నారని తెలిపారు . ఇందులో భాగంగానే నిన్నటిదిన మున్సిపల్ కార్మిక నాయకులపైన వారి కుమారుడు ప్రశాంత్ మరికొందరిద్వారా దాడిచేశారని తెలిపారు. ఈ దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గతంలో ఈయన చేసిన అవినీతిపై జిల్లావ్యాప్తంగా ఆందోళనచేసి జిల్లాఅధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. తక్షణం దాడికి పాల్పడిన ప్రశాంత్ ను అరెస్టుచేసి , అవినీతికి పాల్పడుతున్న శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ను తక్షణం సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పావని చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బిఏ. రాజు స్వామి కి పద్మ ప్రతిభ అవార్డు-2024.

## సిని నటుడు సుమన్ చేతులమీదుగా ప్రదానం.




మదనపల్లి జులై 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణానికి చెందిన పావని చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బిఏ. రాజు స్వామి కి పద్మ ప్రతిభ అవార్డు-2024 ను అందుకొన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్‌లో గురువారం జరిగిన ఎనిమిదవ వార్షికోత్సవ కార్య క్రమంలో పద్మ ప్రతిభా అవార్డు-2024 లు ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఉచిత ఆయుర్వేద వంశ పారంపర్య వైద్యులు గా, వడ్డెర వృత్తి కార్మికుడి గా సేవలు అందిస్తున్న డాక్టర్. బి.ఎ.రాజు స్వామికి మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ న్యాయవాది డా.కె.చక్రవర్తి ద్వారా చలన చిత్ర నటులు సుమన్ చేతులు మీదుగా జ్ఞాపిక మరియు సర్టిఫికెట్ తో పాటు పుష్ప గుచ్చం అందించి, దుశ్యాలువ తో సన్మానించారు. బిఏ రాజు చేపట్టిన సేవ కార్య క్రమాలను గుర్తించిన మనం ఫౌండేషన్ వార్షికోత్సవానికి ఆహ్వానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో సుమన్ చేతుల మీదుగా రాజు స్వామి కి పద్మ ప్రతిభ అవార్డు తో గౌరవించింది. ఈ సందర్భంగా బిఏ రాజు స్వామి మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి పురస్కారం తో గౌరవించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ స్ఫూర్తి తో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉంటానన్నారు. అవార్డు అందించిన మనం ఫౌండేషన్ అధినేత చక్రవర్తికి, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కురబలకోట మండలం లో ఎంపీపీ, జడ్పీటీసీ లు రాజీనామా చెయ్యాలి.

## టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్ డిమాండ్.



మదనపల్లి జులై 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తంబళ్లపల్లి నియోజక వర్గం కురబలకోట మండలం లో ఎంపీపీ, జడ్పీటీసీ లు తమ పదవులకి రాజీనామా చెయ్యాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్ డిమాండ్ చేశారు.వైయస్సార్సీపీ పార్టీకి చెందిన ఎంపీపీ దస్తగిరి, జడ్పీటీసీ బైసాని జ్యోతి ఐటి మంత్రి నారాలోకేష్ బాబు పై అనుచిత వ్యాఖ్యలతో హేళనచేస్తూ మాట్లాడారని దానికి వెంటనే క్షమాపణ చెప్పాలని కోరుతూ టీడీపీ వర్గాలు శుక్రవారం తల పెట్టిన మండలస్థాయి సర్వసభ సమావేశం ముట్టడి కి రాగా ఈ సమావేశానికి మండల స్థాయి వైకాపా ప్రజా ప్రతినిధులెవ్వరూ హాజరు కాలేదు. మంత్రి పై అనుచిత వ్యాఖ్యలతో రెచ్చి పోయిన నాయకులు ఎవ్వరూ రాకపోవడంతో సభ వాయిదా వేశారు. దింతో టీడీపీ నాయకులు కార్యకర్తలు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్రయాదవ్ ఆధ్వర్యంలో నైతిక విలువలు లేని వైకాపా ప్రజా ప్రతినిధులు వెంటనే రాజీనామా చెయ్యాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ టీడీపీ వాణిగ్యవిభాగాల అధ్యక్షులు ఎల్లా రెడ్డి, వెంకటరమణ రెడ్డి, పిచ్చల వాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర, తెట్టు ఉపసర్పంచ్ భాస్కర, పులగంటి సూరి, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి సదాశివ, పార్లమెంట్ కార్యదర్శి మోహనరెడ్డి, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా, బిజేపీ మండలాధ్యక్షులు రజాక్, మునీంద్ర, బాబు, శంకర్ రెడ్డి, రమేష్, మధుకర్ రెడ్డి, చంద్ర శేఖర్ రాజు, లక్ష్మన్న, నరసింహులు, షమీర్, మల్లికార్జున ,ఆలంవల్లి లు పాల్గొన్నారు.

# కడప ఉక్కుపరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలి

## -కేంద్రప్రభుత్వం కడపఉక్కును విస్మరిస్తే సహించం.
## -కడపఉక్కు రాయలసీమహక్కు.
## -గ్రేటర్ రాయలసీమ విద్యార్థి, యువజనసమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసుయాదవ్.




కడప, చిన్న చౌక్, జులై-12-(తరణం విలేఖరి)-కడప ఉక్కుపరిశ్రమను కేంద్రప్రభుత్వం విస్మరిస్తే విద్యాలయాలను ఉద్యమ నిలయాలుగా మారుస్తామని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజనసమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ ప్రభుత్వానికి హెచ్చరించారు.కడప వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికోసం రాష్ట్రవిభజన నేపథ్యంలో కడపజిల్లాలో ప్రభుత్వరంగ ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేస్తామని నరేంద్ర మోడీ సర్కార్ నాడు హామీఇచ్చిందని గుర్తుచేశారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో కడప ఉక్కు ఏర్పాటులో కేంద్రం అలసత్వం వహిస్తున్నదని మండిపడ్డారు. నిత్యం కరువు, ఆత్మహత్యలు, నిరుద్యోగం సీమలో పెరుగుతున్నాయని,ప్రస్తుత బి జె పి ఎం పి సీఎం రమేష్ నాయుడు నాడు కడప ఉక్కుకోసం పదిరోజులు ఆమరణదీక్షలు చేపడితే జిల్లాలో ఉన్న విద్యార్థిలోకం మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. మూడవసారి చంద్రబాబు నాయుడు మద్దతుతో అధికారంలోకి వచ్చిన కేంద్రప్రభుత్వంపై కడపఉక్కు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే కడపఉక్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగట్లో అన్నీఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లుగా కడప ఉ క్కుకు అన్నిరకాల పాజిబుల్టీలు ఉన్నప్పటికి కేంద్రం మౌనంగా ఉండడం సరికాదన్నారు. రాష్ట్రంలోవున్న ఎన్డీఏ ప్రభుత్వం కడపఉక్కుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బాబు, గ్రేటర్ రాయలసీమ విద్యార్థి, యువజనసమాఖ్య జిల్లానాయకులు షాజహాన్, సద్దాక్, ఫైరోజ్, రమణ, శ్రీనివాసులు, రసూల్, భాష తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ భూముల్లో ఆకస్మితకంగా తనిఖీ

### టిడిపి నాయకుడు, అనుచరులు
### అక్రమ మైనింగ్ పాల్పడ్డారు
### చాగణం గ్రామంలో విచారణ చేపట్టిన
### మైనింగ్ అధికారి శ్రీనివాస్ కుమార్

నెల్లూరు జూలై 12(తరణం బ్యూరో )ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్ జరిగినట్లు రుజువైతే.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ శాఖ డీడీ శ్రీనివాస కుమార్ తెలిపారు.సైదాపురం మండలంలోని చాగణం సమీపంలో అక్రమంగా తెల్లరాయి తీసిన రెవెన్యూ భూములను ఆయన పరిశీలించారు. ఈయన వెంట వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది ఉన్నారు.సైదాపురం మండలంలోని చాగణం సమీపంలో ఉన్న రెవెన్యూ భూముల్లో కొందరు అక్రమార్కులు తెల్లరాయిని కొల్లగొట్టారని పిర్యాదులందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు స్పందించారు. ఈ క్రమంలో భాగంగా శుక్రవారం మద్యాహ్నం చాగణం సమీపంలోని రెవెన్యూ భూములను మైనింగ్ శాఖ డీడీ శ్రీనివాస కుమార్ తదితరులు కలిసి పరిశీలించారు.ఆ భూముల్లో గుంతలు ఉండడాన్ని గుర్తించారు. అక్రమ మైనింగ్ జరిగిందా.. లేదా అన్న వివరాలను వారు సేకరించారు.ఈ సందర్భంగా మైనింగ్ డీడీ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ..రెవెన్యూ భూముల్లో అక్రమ మైనింగ్ జరిగిందని తమకు పిర్యాదులు అందాయన్నారు. దీంతో విచారణ చేపట్టామని తెలిపారు. అక్రమాలు జరిగినట్లు రుజువైతే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన





వివరించారు. చాగణం గ్రామ చెందిన టిడిపి నాయకుడు అనుచరులు అక్రమంగా మైనింగ్ తెల్ల రాయి తవ్వి విదేశాలకు తరలించారు.అక్రమ మైనింగ్ పాల్పడిన వారే అధికారులకు ఫిర్యాదు చేయడంవిశేషం, ఈ విచారణలో ఆర్.ఐ దేవీ సింగ్, విజిలెన్స్ ఆరి ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ హసీనా, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులు మరియు ఎపి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన బొమ్మి శెట్టి పురుషోత్తం.

మదనపల్లి జులై 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం లో పలువురు మంత్రుల ను, ఎపి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులను మదనపల్లి కి చెందిన రాష్ట్ర చేనేత విభాగం నాయకులు మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు బొమ్మి శెట్టి పురుషోత్తం మర్యాద పూర్వకంగా కలుసు కొన్నారు. అలాగే వారికి దుశ్యాలువ, పుష్ప గుచ్చం అందజేసి సన్మానించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హొమ్ శాఖ మంత్రి వంగల పూడి అనిత, జల వనరులు శాఖ మంత్రి నిమ్మల రామ నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, బిసి సంక్షేమం, జౌళి వస్త్ర శాఖ మంత్రి ఎస్. సవిత, రవాణా క్రీడల శాఖ మంత్రి మందపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ల తో పాటు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు ను కలుసు కొని వారికి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్ర మంత్రుల పర్యవేక్షణ లో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథం లో ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు. ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గ కేంద్రం నీరుగట్టువారి పల్లె చేనేత రంగానికి గుర్తింపు తెస్తూ సిల్క్ సిటీ గా పేరు గడించిందని ఈ నేపథ్యంలో చేనేత రంగానికి తగిన గుర్తింపు తో పాటు ప్రాధాన్యత ఇవ్వాలని, చేనేత కార్మికులను అదుకోవాలని కోరడం జరిగిందన్నారు. అంతే కాకుండా చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, సిల్క్ రాయితీ కొన సాగించాలని కోరామని పేర్కొన్నారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి కి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. మదనపల్లి లో పార్టీ కోసం



నిబద్ధతతో కష్ట పడిన వారికి తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. మదనపల్లి లో టిడిపి విజయం కోసం అనేక అడ్డంకులు, అవరోదాలు ఎదుర్కొని పసుపు జెండా ఎగుర వేయడం జరిగిందని, ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకత్వం లో రానున్న రోజుల్లో ను పార్టీ కోసం నిస్వార్థం గా సేవలు అందిస్తామన్నారు.

# సీఎం రమేష్ కు ఘన స్వాగతం పలికిన పులివెందుల తమ్ముళ్లు..

కమలాపురం, జులై 12(తరణం విలేఖరిఃఅనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన శుక్రవారం కడప జిల్లాకు వచ్చిన సందర్భంగా సీఎం రమేష్ కి ఘనస్వాగతం పలికిన పులివెందుల నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లుకడప జిల్లా వాసి అనకాపల్లి ఎన్డీఏ పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొంది మొట్టమొదటిసారిగా కడప జిల్లాకు విచ్చేసిన సీఎం రమేష్ కి తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం నుండి కడప ఎయిర్పోర్ట్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా చేరుకొని గజమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం పలికిన వారిలో వేంపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ జిల్లా రైతు అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి వేంపల్లి మండల కన్వీనర్ ఎస్ రామముని రెడ్డి జిల్లా మైనార్టీ కార్యదర్శి పూల అల్లాబక్ష్ జిల్లా ఉపాధ్యక్షుడు బోరెడ్డి జగన్నాథరెడ్డి ఎస్పీ జయచంద్ర రెడ్డి పాపిరెడ్డి గోటూరు నాగభూషణం భాస్కర్ షేక్ ఇలియాస్ యాసీన్ గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొని ఎంపీగా గెలిచిన సీఎం రమేష్ నీ అభినందించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాకు పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలలో నా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం తో ఎనలేని సేవలు

### - జే.బీ.వీ.ఎస్ సంస్థకి ప్రశంసా
### - జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి

కడప జూలై 12( తరణం బ్యూరో)కడప నగరం లో జే.బీ.వీ.ఎస్ చేస్తున్న సేవ కార్యక్రమాలలో బాగంగా ఇప్పటి వరకు ప్రోజెక్ట్ ఔషద సమర్పణ తో వివిధ రక్తదన శిబిరాల్లో అత్యవసర, అస్వస్థత పరిస్థితి లో ఉన్నవారికి ఫిబ్రవరి నుంచి జూన్ వరకు రిమ్స్ రక్తనిది కేంద్రానికి 1029 యూనిట్లు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిది కేంద్రానికి 391యూనిట్లు రక్తదానం చేసినందుకు గాను నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి మణికంఠ చేతుల మీదుగా జే.బీ.వీ.ఎస్ సంస్థ వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ నీ రెడ్ క్రాస్ సొసైటీ శివశంకర్ రెడ్డి రిమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కలిసి ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి మణికంఠ మాట్లాడుతూ భారతదేశంలోని యువతని ప్రోత్సహించి నవ భారతాన్ని నిర్మించే దిశగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు . డిగ్రీ చదువుతున్న విద్యార్థులు




కలిసి జే.బీ.వీ.ఎస్ అనే ఒక సంస్థ స్థాపించి కడప నగరంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న వీరికి అభినందనలు తెలుపుతూ సంస్థ సభ్యులు అందరూ కలిసి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి యువతకి మార్గదర్శకంగా నిలవాలని జే.బీ.వీ.ఎస్ సంస్థ సభ్యులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ఎన్నెకే వాలంటీర్లు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీలు, రుణాలు పై అవగాహన సదస్సు

### వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి



నెల్లూరు జూలై 12(తరణం బ్యూరో )సైదాపురంలోని సొసైటీలో ఏర్పాటై ఉన్న సేవాకేంద్రం వద్ద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారిణి హైమావతి...రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలు,రుణాలు వంటి వాటిపై అవగాహన కలిగించారు.అనంతరం ఏ.వో హైమావతి మాట్లాడుతూ.. సాగుదారులు ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నారు. అలాగే కౌలు రైతులు కూడా సీసీఆర్ కార్డులు తీసుకోవాలని సూచించారు. సీసీఆర్ కార్డుల ద్వారా రుణాలు పొందే వీలుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అనేక పథకాలు అమలు చేస్తోందని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు పుష్ప,టిడిపి నాయకులు రాజశేఖర్ రాజు, వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వరి రైతులకు అతిపెద్ద వరి ఫ్యాక్టరీ నిర్మిస్తాం

### -రైతుల సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు జూలై 12 ( తరణం ప్రతినిధి)రాజమండ్రిలో అతిపెద్ద వరి ఫ్యాక్టరీ నిర్మిస్తున్నాం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ప్రతిరోజూ 3,000 టన్నుల నుండి 3,500 టన్నుల ధాన్యం అవసరమవుతుందన్నారు, ఆ ఫ్యాక్టరివారు రైతులకు వడ్డీలేని రుణాలు ఇస్తారని, తడిసిన ధాన్యాన్ని కూడా వారే కొంటానని తెలిపారు. వరి రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా పరిష్కారించటానికి సిద్దంగా ఉన్నానన్నారు . తడిసిన ధాన్యాన్ని కొనాలని మిల్లర్లతో చర్చిస్తానన్నారు. గత రెండు సంవత్సరాలుగా తగ్గించి ఇచ్చిన సొమ్మును తిరిగి ఇప్పించటానికి ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, రైతు నాయకులు వందనపు సాయిబాబు, గూడపాటి శ్రీనివాసరావు, కే.సత్యనారాయణ, ముళ్ళపూడి శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

# పరశురామవతారం లో దర్శనమిచ్చిన జగన్నాధుడు

### ..ఉత్సవ్ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి



(అనకాపల్లి.జూలై12,తరణం ప్రతినిధి)అనకాపల్లి గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహొత్సవ భాగంగా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజమ్మ హాలు వద్ద కొలువైన సుభద్రా బరభద్ర జగన్నాథ స్వామి వారు శుక్రవారం భక్తులకు పరశురామవతారం లో దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమం ఆలయ ఉత్సవ్ కమిటీ చైర్మన్ గా దాడి బుజ్జి, ఆలయం ఈవో రాజా సులోచన, ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ,డైరెక్టర్లు. బొండా రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బోడ్డేడ వెంకట చలపతిరావు, కాంద్రేగుల వెంకట వీర అప్పారావు, బుగత కోటేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ద లక్ష్మీ అప్పారావు, శరగడం కృష్ణ , భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రైల్వే సమస్యలను పరిష్కరించండి

**-సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ ని కలిసి పలు సమస్యలను వివరించిన ఎంపి శ్రీకృష్ణదేవరాయలు**



అమరావతి జూలై 12 (తరణం ప్రతినిధి) రైల్వే సమస్యలు పరిష్కారం కోరుతూ శుక్రవారం హైదరాబాదులోని రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను టిడిపి పార్లమెంటరీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విన్నవించారు. పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని జీఎంకు ఎంపీ అందజేశారు. పల్నాడు ప్రజలకు మేలు కలిగేలా ప్రస్తుతం సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు ఉన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కు పిడుగురాళ్ల స్టేషన్లో స్టాపేజ్ ఇవ్వాలని కోరారు. విజయవాడ నుండి బెంగుళూరు వరకు నరసరావుపేట, వినుకొండలో స్టాప్‌లతో కొత్త వందేభారత్ రైలుని ప్రారంభించాలని కోరారు. పెదకూరపాడు స్టేషన్ లో పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాపేజ్‌ని ఇవ్వాలని, సత్తెనపల్లి స్టేషన్‌లో ఫలకనుమా ఎక్స్‌ప్రెస్ కు స్టాపేజీ ఇవ్వాలని, విశాఖపట్నం నుండి గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేసారు. పేరుచెర్ల నుండి గన్నవరం లేదా పెదవుటపల్లికి కొత్త ఎమ్ఎమ్ టిఎస్ రైలు సేవలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ విజయవంతంగా 25 సంవత్సరాల సేవలను పూర్తి చేసుకుందని, ప్రస్తుతం ఉన్న బోగీలను వందే భారత్ రైళ్ల ప్రమాణాలతో కొత్త బోగీలకు మార్చాలని కోరారు. కొత్త జిల్లా పల్నాడులో ఆర్ ఓబీలు, ఆర్యుబిలు నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, కొత్తవి మంజూరు చేయాలని కోరారు. పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, వినుకొండ, మాచర్ల, నడికుడి రైల్వే స్టేషన్లను ప్రతిష్టాత్మకమైన అమృత్ భారత్ స్టేషన్ పథకం ఆధునికీకరణ చేపట్టాలని కోరారు. రైల్వే లైన్ పనులని పూర్తి చెయాలనీ కోరారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట

**..రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్**

(విశాఖపట్నం.జూలై12,తరణం ప్రతినిధి)ఉత్తరాంధ్ర అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరాల జల్లు కురిపించటం అభినందనీయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,తెదేపా విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు దాడి రత్నాకర్ పేర్కొన్నారు.స్థానిక రింగ్ రోడ్ లక్ష్మీనారాయణ నగర్ లో ఉన్న డివిఆర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రత్నాకర్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారి ఉత్తరాంధ్రలో పర్యటించిన సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేయటం హర్షనీయం అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో తాగునీటి ప్రాజెక్టులు సర్వనాశనం కాగా నేడు చంద్రబాబు ఆ ప్రాజెక్టులకు జనసత్వాలు అందించేందుకు నడు బిగించారన్నారు.వైసిపి హయాంలో మూలనపడ్డ తాగునీటి ప్రాజెక్టులకు ఆయన మోక్షం కలిగిస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా ఎనిమిది వందల కోట్ల రూపాయలతో పుష్కర ఎత్తిపోతల నుంచి అనకాపల్లి జిల్లాకు అందించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. ఇది కార్యరూపం దాల్చితే రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని రత్నాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా మొదలైందని చంద్రబాబు ప్రకటించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయితే అనకాపల్లి జిల్లా రూపురేఖలే మారిపోతాయి అన్నారు. రైతుల జీవితాలు వెలుగులతో నిండుతాయన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కు అన్యాయం జరిగితే దానిని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ ను అన్ని విధాల ఆదుకునేందుకు చంద్రబాబు నడు బిగించారన్నారు.వైసిపి పాలనలో మూతపడ్డ తాగునీటి ప్రాజెక్టులకు చంద్రబాబు ఊపిరిపోస్తున్నారని తెలిపారు. 2026 నాటికి భోగాపురం విమానాశ్రయం నిర్మాణం పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దీంతో ఎయిర్ పోర్టు పరిసరాలు ఎంతో అభివృద్ధి చెందుతాయి అన్నారు. ప్రధానంగా విశాఖ విజయనగరం శ్రీకాకుళం ప్రాంతాలు అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతాయని తెలిపారు.ఉతరాంధ్రను దేశంలోనే తలమానికంగా నిలిపేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలో బీచ్ రోడ్ ను అనుకుని 560 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని శిలాఫలకాలు వేశారన్నారు.ప్రస్తుతం ఆ పలకలు తప్ప అక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా రవాణా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్నారు. బాగా నేడు చంద్రబాబు విశాఖలో రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు.ఈ మేరకు షీలా నగర్ నుంచి సబ్బవరం వరకు రోడ్డును ఏర్పాటు చేసేందుకు చర్యలు ఊపొందుకుంటున్నాయని పేర్కొన్నారు.రెండు మాసాల్లో



ఈ పనులు ప్రారంభించే అవకాశం ఉదని చంద్రబాబు నాయుడు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా చోడవరం, మాడుగుల మధ్య సెజ్ ఏర్పాటుకు కూడా చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ మేరకు అవసరమైన భూములు పరిశీలించాలని చంద్రబాబు ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో సెజ్ ఏర్పాటు అయితే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు.విశాఖలో పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరిగినట్లు కూటమి ప్రభుత్వం గుర్తించిందన్నారు. త్వరలోనే దీనికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కాగా గంజాయి, డ్రగ్స్ పై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని ఈ దిశగా కఠినమైన నిర్ణయాలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని రత్నాకర్ పేర్కొన్నారు. కాగా అనకాపల్లి జిల్లాలో వైసిపి హయాంలో మూతపడ్డ చక్కెర కర్మాగారాలకు చంద్రబాబు ఊపిరిపోస్తున్నారన్నారు. రైతుల కళ్ళల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారని తెలిపారు. జిల్లాలో చెరుకు వినియోగం తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గంగా చక్కెర కర్మాగారాల స్థానంలో రైతుల భాగస్వామ్యంతో ఇథనాల్ తయారీ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కాగా విశాఖ ఎన్ఏడి జంక్షన్ నుంచి ఇసుక తోట వరకు 12 కూడళ్ల వద్ద 1200 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్ నిర్మాణానికి రంగం సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అనకాపల్లి ప్రజలకు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న 22ఏ సమస్యను పరిష్కరించాలని చంద్రబాబును కోరడం జరిగిందని రత్నాకర్ తెలిపారు. గతంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సహకారంతో ఈ సమస్య కొంతమేరకు తీరినా పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. కాగా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని చంద్రబాబును కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన తక్షణమే స్పందించి ఈ అంశంపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రధానమంత్రి మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కృషి చేస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రగతికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి రత్నాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి సమస్యను సత్వరమే పరిష్కరిస్తాం

**- సుగవాసి**



ఒంటిమిట్ట జూలై 12 తరణం విలేఖరి మంటపంపల్లి పంచాయతీలో నెలకొన్న నీటి సమస్యను తొలగించడానికి చర్యలు చేపడతామని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం ఒంటిమిట్ట మండల పరిధిలోని మంటపంపల్లి గ్రామపంచాయతీలోని మారయ్య గారి పల్లెలో టిడిపి యువ నాయకులు ముద్దు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ భాష ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. వారు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం కు శాలువా కప్పి, పుష్ప మాల వేసి ఘనంగా సత్కరించారు. పుష్పాలు చల్లుతూ బాణా సంచా పేలుస్తూ డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తాను పరిశీలించిన గ్రామాలలో ఫ్లోరైడ్ సమస్య, నీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి చర్యలు చేపడుతామని అన్నారు. పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉండి వారి శ్రేయస్సుకు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే సగం బలం అని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం ఆలుపెరుగని కృషి చేయాలని అన్నారు. పార్టీలో ఎవరికి తగిన గుర్తింపు వారికి ఉంటుందని, దానిపై ఎటువంటి అపోహలు అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ సుధాకర్ రెడ్డి, కమతం చంద్రమౌళి నాయుడు, కమతం రమేష్ నాయుడు, కమతం చంద్రశేఖర్ నాయుడు,, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లస్టర్ ఇంచార్జి ఎస్ వి రమణ,, పత్తి సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను గుర్తించుకుంటాం

**- సుగవాసి**

ఒంటిమిట్ట జూలై 12 తరణం విలేఖరి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పని చేసే ప్రతి కార్యకర్తను గుర్తించుకుంటామని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం ఒంటిమిట్ట మండల పరిధిలోని సాలాబాదు గ్రామపంచాయతీలో ఒంటిమిట్ట మండల టిడిపి యువ నాయకులు కె వినోద్ రెడ్డి, పి కొండారెడ్డి, ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. వారు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం కు శాలువా కప్పి, పుష్ప మాల వేసి ఘనంగా సత్కరించారు. పుష్పాలు చల్లుతూ బాణా సంచా పేలుస్తూ డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉండి వారి శ్రేయస్సుకు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే సగం బలం అని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం ఆలుపెరుగని కృషి చేయాలని అన్నారు. పార్టీలో ఎవరికి తగిన గుర్తింపు వారికి ఉంటుందని, దానిపై ఎటువంటి అపోహలు అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన



కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లస్టర్ ఇంచార్జి ఎస్ వి రమణ, సీనియర్ నాయకులు లాయర్ రామదాసు, యేసు, సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండండి.

**మైనర్లు వాహనాలు నడపరాదు.**

**హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి.**

**మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శివలింగయ్య.**

మదనపల్లి జులై 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మైనర్ విద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకొని అమ్మనాన్నల ముఖాల్లో విషాదం నింపవద్దని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య విద్యార్థులకి సూచించారు. ప్రతి ఒక్కరు వాహన నిబంధనలు మేరకు జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలను అరికట్టడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య హాజరయ్యారు. ఆయనకు కళాశాల యాజ మాన్యం పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివలింగయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మైనర్ బాల బాలికలు డ్రైవింగ్ చేయ రాదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని పిలుపు నిచ్చారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ అసలు చేయకూడ దన్నారు. హెల్మెట్ లేకుండా, డ్రైవింగ్ చేయడం వల్ల పొరపాటున రోడ్డు ప్రమాదం సంభవిస్తే ప్రాణాలను కోల్పోయే ప్రమాదం పొంచి ఉంటుందనిహెచ్చరించారు. కావున హెల్మెంట్ ధరించాలని సూచించారు. తద్వారా మరణించిన వారి కుటుంబాల్లో విషాదం నెలకొంటుందన్నారు. వారి తల్లిదండ్రులు దుఃఖములో మునిగి పోతారన్నారు. తాను కూడా మదనపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తినేనన్నారు. ఈ ప్రాంత ప్రజలు బాగుండాలనే ఆకాంక్ష తనలో ఉందని



విద్యార్థులకు తెలిపారు. ఈనెల 1వ తారీకు నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలను తీసుకొచ్చాయిని, ఆ చట్టాల ద్వారా ఎవరైనా కేసులో ఇరుక్కుంటే బయట పడడం చాలా కష్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడు ఆత్మహత్య



కమలాపురం, జులై 12(తరణం విలేకరి)కడప కార్పొరేషన్ నందు స్వీపర్ గా పనిచేస్తున్న సుబ్రమణ్యం 35 గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకునట్లు ఎస్సై హృషికేశవరెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు కమలాపురం దర్గా వీధి లో నివాసముంటున్న సుబ్రమణ్యం తన ఇంటిలో గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ కలహాలే ఈ మృతికి కారణం అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు

# నకిలీ విలేకరులపై చట్టపరమైన చర్యలు.

### .మియాపూర్ ఏసీపీ నరసింహ రావు



శేరిలింగంపల్లి, జులై 12 (తరణం ప్రతినిధి):నకిలీ గుర్తింపు కార్డు చూపించి భవన నిర్మాణదారులను, చిన్నచిన్న వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేసే నకిలీ విలేకరుల పట్ల కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మియాపూర్ ఎసిపీ నరసింహారావు హెచ్చరించారు. అలాగే కొద్ది మంది రాజకీయ నాయకులు నిర్మాణదారులను బెదిరించి డబ్బులు వసూలు చేసుకుంటున్నారని తన దృష్టికి వచ్చిందని ఆయన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి నకిలీ విలేకరులు, రాజకీయ నాయకుల పట్ల కొత్తరకమైన చట్టాలు అమలులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. నకిలీ విలేకరులు, రాజకీయ నాయకులు జిహెచ్ఎంసి అధికారులమని చెప్పుకునే నకిలీ వ్యక్తులపై కఠినమైన కేసులను నమోదు చేస్తామని ఏసిపి హెచ్చరించారు. శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో కొద్దిమంది నకిలీ వ్యక్తులు తాము విలేకరులమని చెప్పి భవన నిర్మాణదారుల వద్ద నుండి, అలాగే చిన్న చిన్న వ్యాపారుల వద్ద నుండి డబ్బులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇలా చేస్తున్న వారిపై రహస్యంగా దర్యాప్తు చేపట్టి నివేదికలను రూపొందించామని తెలిపారు. అట్టి వ్యక్తులపై త్వరలో కేసులను నమోదు చేస్తామని చెప్పారు. కొత్త చట్టాల ప్రకారం అట్టి వ్యక్తులపై ఆర్గనైజింగ్ క్రైమ్ పేరిట కఠినమైన కేసులను నమోదు చేస్తామని ఏసీపీ హెచ్చరించారు. ఇంకా ఎవరైనా బాధితులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటుంటే తమకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. ఫిర్యాదు అందిన 24 గంటల లోపే విచారించి కొత్త చట్టాల ప్రకారం కేసులను నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా ఏ రాజకీయ పార్టీ నాయకులమని చెప్పుకున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చెప్పారు. భవన నిర్మాణదారులు, వ్యాపా రస్తులు మున్సిపల్ అనుమతులను పొంది చట్ట ప్రకారమే వ్యాపారాలను అలాగే నిర్మాణాలను చేపట్టుకోవాలని సూచించారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. చట్టపరమైన అనుమతులను పొంది వ్యాపారాలను, భవనాలను నిర్మాణాలు చేసుకునే వారికి పోలీసుల రక్షణ ఎల్లవేళలా ఉంటుందని ఏసిపి నరసింహారావు భరోసా ఇచ్చారు. ఈ మధ్యకాలంలో కొద్దిమంది నకిలీ విలేకరులు యూట్యూబ్ ఛానల్ పేరు చెప్పుకొని అమాయకమైన నిర్మాణదారులను బెదిరింపు లకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. కొందరు కేటుగాళ్లు ట్రూ కాలర్ లో జిహెచ్ఎంసి అధికారులమని, విజిలెన్స్ అధికారులు అని చెప్పి కొద్దిమంది అధికారులు పేర్లు పెట్టుకుని బెదిరిస్తున్నారని తమ వద్ద సమాచారం ఉందని ఆయన చెప్పారు. ఇలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలను తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే చిన్న చిన్న వ్యాపారులు భవన నిర్మాణాలు నిర్మాణదారులు నకిలీ విలేకరుల పట్ల జాగ్రత్తగా ఉంటూ తమకు సమాచారం అందించాలని మియాపూర్ ఏసీబీ నరసింహారావు తెలిపారు.

# టీజీఐఐసీ ఛైర్ పర్సన్ గా నిర్మలా జగ్గారెడ్డి బాధ్యతల స్వీకారం

### హాజరైన మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్, పొన్నం తదితరులు



పఠాన్ చేరు, జూలై 12 (తరణం ప్రతినిధి):తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ (టీజీఐఐసీ) చైర్ పర్సన్ గా నిర్మలా జగ్గారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. బషీర్ బాగ్ లోని టీజీఐఐసి కార్యలయంలో ఆడంబరంగా జరిగింది. మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ నేత జెట్టి కుసు మకుమార్, కుమారుడు దత్తురెడ్డి, కుమార్తె జయారెడ్డి, అభిమానుల సమక్షంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు రాష్ట్ర మంత్రులు ఉత్తమకుమా ర్రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్ కుమార్ గౌడ్ లతో పాటు పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నిర్మలా జగ్గారెడ్డిని అభినందించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున జగ్గారెడ్డి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతి శ్రీకాంత్ గౌడ్ మాసాబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజర య్యారు. కోఆపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా మానాల మోహన్ రెడ్డి కూడా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

# నల్లగండ్ల హుడా కాలనీ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం

### జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, జూలై 12 ( తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో ఉన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పర్యటించిన శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా తమ కాలనీ లో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్, సీసీ రోడ్లు,ఇంటర్నల్ కనెక్టింగ్ రోడ్స్, మంచి నీళ్లు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు, ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్ రెడ్డి, డి ఈ.విశాలాక్షి, హనుమంతు నాయక్, జలేందర్ రెడ్డి, రంజిత్ పూరి, దొర బాబు, భారత్, సుందర్ లాల్, కృష్ణ మూర్తి, కాశీనాథ్, సురేష్, ఆకాశ్ పూరీ, విశ్వనాథ్, సుందర్ లాల్, దివాకర్, రవి చాగంటి, రాజా రెడ్డి, రవి నేత, శ్రీ హర్ష, భార్గవ్, దొరబాబు, అర్జున్ రావు, మూర్తి, విశ్వనాథం,, హర్ష, జోన్స్, భార్గవ్, నర్సింగ్ నాయక్, రమేష్, రంగస్వామి, మురళీ, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఇంటి పరిసరాలను పరిశు భ్రం చేసినమున్సిపల్ చైర్మన్ రాజురాసత్యం దంపతులు



ఖానాపూర్ జులై 12(తరణం బ్యూరో )ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా కుటుంబ సభ్యులతో కలసి ఇంటి పరిసరాలను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం దంపతులు శుక్రవారం శుభ్రం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వారం ప్రతి ఒక్కరు వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసర ప్రాంతాలలోగల పాత టైర్లు, కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాలు పూల కుండీలలో నిలువ ఉన్న నీటిని తొలగించాలని అన్నారు కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురి కాకుండా చూసుకోవాలని నిల్వ ఉన్న నీటిపై అనేక రకమైన బ్యాక్టీరియా దోమలు ఏర్పడి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులకు గురికాకుండా చూసుకోవాలని సత్యం దంపతులు కోరారు

# అమీన్ పూర్ పురపాలక సంఘంలో సాధారణ బడ్జెట్ ను కమిషనర్ తో కలిసి ఆమోదం.

### .చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జూలై 12 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ పురపాలక సంఘ కార్యాలయంలో తుమ్మల పాండురంగా రెడ్డి మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఏ.జ్యోతి రెడ్డి ఏర్పాటు చేసిన సాదారణ సమావేశంలో వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొని ఈ క్రింది ఎజెండాలో పొందుపరిచిన అంశములు అన్నింటిని తీర్మానించి ఆమోదించడ మైనది. వివిధ అభివృద్ధి పనులకు గాను మున్సిపల్ సాధారణ నిధులనుండి 14 కోట్ల.50 లక్షల రూపాయలను మౌలిక సదుపాయాల నిర్వహణ, రోడ్లు, శానిటేషన్ ఖర్చుల గురించి, హరిత హారం తదితర ప్రతిపాదనలతో పనులు చేపట్టుటకు కౌన్సిల్ ఆమోదం జరిగింది. కౌన్సిల్ సభ్యులు వారి వార్డులలో ఉన్న విద్యుత్, రోడ్లు, యుజిడి, వైకుంఠధామాల సమస్యలు సంబంధించిన పనులను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చి చర్చించడం జరిగినది, వెంటనే అట్టి పనులను వేగవంతం చేసి పూర్తి చేయవలసిందిగా సంబంధిత అదికారులను ఆదేశించారు అమీన్ పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళవలసిన బాధ్యత తనతోపాటుగా కౌన్సిల్ సభ్యులు అందరికీ ఉన్నందున తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను వెను వెంటనే పరిష్కరించుటకు కృషిచేయవలసిందిగా చైర్మన్, కౌన్సిల్ సభ్యులను కోరారు. ఈ సమావేశంనకు వెంకట రమణ డిప్యూటీ ఈఈ, ప్రవీణ్ ఏ ఈ, వెంకటరామయ్య మున్సిపల్ ఆర్ ఓ, మణికంట (ఎలెక్ట్రికల్ ఏ ఈ), వెంకటరాంరెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 75వ వన మహోత్సవం మొక్కలను నాటిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ జులై12(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలోని గ్రీన్ ఫీల్ స్టేడియంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 75 వన మహోత్సవం కార్యక్రమంలో మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు అధికారులతో కలసి మొక్కలను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ నాటారు సందర్భంగా మాట్లాడుతూ 75 వన మహోత్సవం సందర్భంగా ఈరోజు గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో మొక్కలను నాటామని ప్రజల ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో మరియు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో అధికారులు మొక్కలను నాటి అవి పెరిగి పెద్దయేంతవరకు వాటిని పెంచి పర్యావరణాన్ని కాపాడాలని అది మన అందరి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్స్ నాయకులు నాయిని సంతోష్ పరిమి సురేష్ అమాన్ నుల్ల ఖాన్, అంకం రాజేందర్ షబ్బీర్ పాషా మున్సిపల్ కమిషనర్ మనోహర్ ,ఎంపీడీఓ సునీత సీడీపీఓ సరిత,మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, పాక్స్ చైర్మన్ లు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఆమంద శ్రీను, వెంక గౌడ్, నాయకులు సలీం ఖాన్,తోట సత్యం, యుసూఫ్ ఖాన్, పుప్పాల శంకర్, గౌర్రె గంగాధర్,నేరేళ్ల సత్యనారయణ,చరన్,రాజేందర్,మ్యదరి రాజేశ్వర్, శేషాద్రి,లండేరి రమేష్,జుని, జహీర్,మజీద్, లక్ష్మి పతి, శాకత్ పాషా,జెంగిలి శంకర్,రాజు, బొడ్డు గంగన్న,మీర్జా, నహీం, రామచేందర్,నిట్ట రవి,రమేష్, ముషీర్,జహీర్, మున్సిపాలిట అధికారులు సిబ్బంది, మెప్మా,అంగన్వాడి సిబ్బంది, ఖానాపూర్ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు,బి

# న్యాయవాది పై దాడిని నిరసిస్తూ కోర్టు విధులను బహిష్కరించిన ఖానాపూర్ న్యాయవాదులు



ఖానాపూర్ జులై 12(తరణం బ్యూరో )సిద్దిపేట న్యాయవాది రవి కుమార్ పై జరిగిన పోలీసుల దాడికి నిరసనగా ఖానాపూర్ పట్టణములో కోర్టు న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరించారు ఇలాంటి దాడులు సరి కాదన్నారు, ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. ఖానాపూర్ బార్ అసోసియేషన్అధ్యక్షులు మంత్రరాజాం సురేష్ తో పాటు వెంకట్ మహేంద్ర బక్క శెట్టి కిషోర్ నేరల్ల సత్యం కిషోర్ నాయక్ శివ వేణు వినయ్ షబ్బీర్ పాషాతదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పేద ఆడపడుచులకువరం

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ జులై 12(తరణం బ్యూరో ) పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వరమని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దదారులకు శుక్రవారం అందజేశారు సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ప్రతి ఒక్కరు లబ్ధి పొందుతారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని అందుకోసమే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ ఎంపీడీవో సునీత ఎమ్మార్వో మామిడి శివరాజ్ ఆర్ఐ రాజేశ్వర్ కౌన్సిలర్స్ నాయకులు నాయిని సంతోష్ పరిమి సురేష్ అమానుల్లా ఖాన్ షబ్బీర్ పాషా మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, ఖానాపూర్ పట్టణ, మండల, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

## విద్యాతోనే సమాజంలో గుర్తింపు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ జులై 12(తరణం బ్యూరో )మానవ మనుగడకు చెట్లే జీవనాధారమని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూరు మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ ఆవరణలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అధికారులు,విద్యార్థులు, మండల నాయకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. చెట్లతోనే మానవ జీవనం ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రపంచంలో వాయు కాలుష్యం, జల కాలుష్యం, భూకాలుష్యం జరగడానికి మనిషే కారణమని,తన స్వంత స్వలాభం కోసం చెట్లు నరికి వేస్తున్నాడని అన్నారు. కావున యేథేచ్ఛగా చెట్లను నరకకూడదని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.చదువుకు పేదరికం అడ్డుకాకూడదని చదువును మధ్యలో ఆపకూడదని విద్యార్థులకు సూచించారు.పట్టుదల,కసితో చదివితే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. గొప్ప లక్ష్యాలను పెట్టుకోని ఇంజనీర్లు,శాస్త్రవేత్తలు, డాక్టర్లు,పోలీసులు,రాజకీయ నాయకులు కావాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రవేటు రంగాలలో రాణించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు.అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించి, వినతిపత్రం అందజేశారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరాన్ని పరిరక్షించాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష



నిర్మల్ జులై 12(తరణం బ్యూరో ) వనమహోత్సవంలో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.శుక్రవారం సోన్ మండలం సాకెర గ్రామ శివాలయ ప్రాంగణంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వనమహోత్స కార్యక్రమంలో అధికారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పచ్చదనం పెంపొందించడానికి వన మహోత్సవ కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 5 లక్ష్యలకు పైగా మొక్కలు నాటడం జరరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతిగృహాలు, కిచెన్ గార్డెన్, రహదారులు, ప్రాజెక్టుల కాలువలు, ఆయా ఖాళీ ప్రదేశాలలో శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడవులను సంరక్షించడం, పర్యావరణ పరిరక్షణ కోసం అధిక సంఖ్యలో మొక్కలు నాటాలని సూచించారు. చెట్లు ఆక్సిజన్ అందించి జీవకోటిని బ్రతికిస్తుందని, అలాంటి చెట్లను మనం బ్రతికించాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. అనంతరం జాఫ్రాపూర్ గ్రామ రైతు పంట పొలంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. సాగువిస్తీర్ణం, పంట నమోదు, దిగుబడి తదితర విషయాలను అధికారులు, రైతులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రైతు నుండి పంటసాగు, విస్తీర్ణం నమోదు చేయాలని సూచించారు. పంటల సాగులో సందేహాలను నివృత్తి చేసి అధిక దిగుబడులు సాధించేలా రైతులకు సలహాలు, సూచనలు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్డిఓ విజయలక్ష్మి, జడ్పి సిఈఓ గోవింద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ మల్లేష్, అధికారులు, ఉపాధి హామి సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫకీర్ పల్లెలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం.



కడప, కార్పొరేషన్, జూలై 12(తరణం విలేఖరి)పక్కీర్ పల్లె లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే ప్రోగ్రాం ని కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖది కారి డాక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.కాలనీ లో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వారానికి ఒకసారి ఇళ్ల లోని తోట్లు, కుండలు, బానలు, కూలర్లు శుభ్రం చేసుకోవాలన్నారు. ఇళ్ల లోని వ్యర్థ పదార్థలు మురికి కాలువ లలో వేయకూడదని చెప్పారు.దానివల్ల దోమలు పెరుగుతాయని చెప్పారు. ఈ వర్షకాలం లో ప్రతి ఒక్కరు డైయెరియ రాకుండ నీళ్ల వేడి చేసి త్రాగాలని చెప్పారు.మాల మూత్రాలకు వెళ్లి వచ్చాక చేతులు శుభ్రం చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్. హైమావతి, ఏ ఎం ఓ. వెంకట రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగలక్ష్మి రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు%బ

# నిర్మల్ జిల్లాలోని సోషల్ మీడియా సెల్ కి చిక్కిన అరాచక శక్తులు

## ముగ్గురు అదుపులోకి జిల్లా ఎస్పి డా.జి. జానకి షర్మిల




నిర్మల్ జులై 12(తరణం బ్యూరో )ఇన్స్టాగ్రామ్ వేదికగా మతిన్ మాఫియా అనే పేజి క్రియేట్ చేసుకుని ప్రజలను బయభ్రన్తులకు గురిచేసే అసంగిక శక్తులని సోషల్ మీడియా ద్వార ఆహ్వానిస్తూ అరాచకాలు చేస్తున్న వారిని అరెస్ట్ చేయటం జరిగిందని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల విలేకరుల సమావేశంలో తెలిపారు జల్సాలకు అలవాటుపడి జనసంచారం లేని ప్రదేశం లో ఏకాంతం గా ఉండే జంటలను రాత్రివేళలో ఒంటరిగా వెళుతున్న వ్యక్తులను, లక్ష్యం గా చేసుకొని నకిలీ తుపాకీ తో బెదిరించి ఒంటరిగా నిద్రిస్తున్న వ్యక్తులనుండి, రాత్రివేళలో బస్సు స్టాండ్ లలోనిద్రిస్తున్న వారినుండి అందినకాడికి దోచుకొంటున్నరని వివరించారు నిర్మల్ కు చెందిన ముగ్గురు సభ్యుల ముఠా అరెస్ట్. ౹ఈ రోజు ఉదయం నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్ లో గా విధులు నిర్వహిస్తున్న అశోక్ ఎస్ ఐ తన సిబ్బంది తో మంచిర్యాల చౌరస్తా లో వాహనల తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఒక స్కూటీ పై వస్తు, పోలీస్ లను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి శ్యామ్ ఘడ్ వద్ద ఆవేశ్ చౌస్, షేక్ మతీనుద్దీన్ లను అదుపులోకి తీసుకొని చెక్ చేయగా వారి వద్ద ఒక తుపాకీ లభించింది. ఇట్టి విషయాన్ని ఎస్ ఐ వెంటనే ఇన్స్పెక్టర్ నిర్మల్ టౌన్ కి తెలియజేయగా ఆవేశ్ చౌస్ షేక్ మతీనుద్దీన్ మిత్రుడు శేక్ ఆదిల్ లను అదుపులోకి తీసుకొని విచారించగా ఈ క్రింది విషయాలు బహిర్గతం అయ్యాయని వివరించారు గతం లో షేక్ మతీనుద్దీన్ మొబైల్ ల దొంగతనం కేసు లో నిందితుడు గా ఉన్నాడు శైక్ ఆదిల్ గతం లో హైదరాబాద్ లో గుర్తు తెలియని వ్యక్తి వద్ద ఒక తుపాకీ కొనుగోలు చేశాడు. వీరు ముగ్గురు జల్సాలకు అలవాటు పడి ఒక ముఠా గా ఏర్పడ్డారు. శైక్ ఆదిల్ వద్ద గల తుపాకీ ని ఉపయోగించుకొనితుపాకీ తో బెదిరించి వివిధ ప్రజల వద్ద నుండి దోచుకున్నారు. ఇలా గత కొంత కాలం గా చేస్తున్నారు. పరువు పోతుందని బయపడి ఇట్టి విషయాన్ని ఎవరు బయటకి చెప్పుకోలేని వారినే లక్ష్యం గా చేసుకొని దోపిడి లకు పాల్పడ్డ ముగ్గురు నేరస్తులు.సెజర్ : వీరి వద్ద నుండి 01) నకిలీ తుపాకీ స్కూటీ ఫోన్స్ స్వాధీనం చేసుకొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డా.జి. జానకి షర్మిల మాట్లాడుతూ జిల్లలో సోషల్ మీడియా పై 24 గంటలు నిఘా ఉంచటానికి ప్రత్యేక సెల్ ని ఏర్పాటు చేయటం జరిగింది, సమాజంలో అలజడి సృష్టించే విదంగా ఎటువతి పోస్టులు పెట్టిన వాటిని వేరే వారికి చేర వేసిన వారి పైన చట్ట రిత్య కటిన చర్యలు తీసుకో బడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ డిఎస్పి గంగారెడ్డి, పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్, నిర్మల్ రూరల్ సిఐ శ్రీనివాస్,జై కిస్టు హెడ్ కానిస్టేబుల్, గణేష్ , విజయ్ వర్మ కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ నేత ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్న ఎమ్మెల్యే.



కమలాపురం, జులై 12(తరణం విలేకరి)కమలాపురం నగర పంచాయతీలో శుక్రవారం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి విస్తృత పర్యటన చేశారు. పర్యటన అనంతరం టిడిపి జిల్లా మైనార్టీ నాయకులు ఖాదర్ బాష ఇంత ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, తోపాటు యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే ను మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా ఆయన అనుచరులు ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో కాపు సంఘం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి దాదిరామయ్య,సాబుల్, అజమ్ పాల్గొన్నారు.

# వృద్ధురాలిని అక్కున చేర్చుకుని ఆనందాన్ని పంచుతున్న ఆనంద వృద్ధాశ్రమం.



మదనపల్లి జులై 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం లో నిరాధారణకు గురైన వారందరికీ ఆశా దీపంగా చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ. గురువారం రాత్రి స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు నడవలేని స్థితిలో కాళ్లపై ప్రాకుతూ దీన స్థితిలో ఉన్న శ్యామలమ్మ ను అడ్వకేట్ బాల జ్యోతి మరియు బషీర్ అహ్మద్ ఖాన్ లు చైతన్య అనాధా శ్రమానికి చేర్చారు. తైల సంస్కారం లేక, మట్టి గొట్టుకు పోయిన జుట్టు తో మాసిన ఒళ్ళుతో తీసుకురావడం జరిగింది. వెంటనే సంస్థ జనరల్ సెక్రటరీ కవిత రాణి, డాక్టర్ జి వి ఎస్ బాబు లు వ్యవస్థాపక అధ్యక్షులు ఆనందన్ కి సమాచారం చేరవేసి శ్యామలమ్మకు ఆ రాత్రి సమయంలో క్షురకర్మ, స్నానము చేయించి కావలసిన మందులు ఇప్పించి అన్నపానాదులు అందజేసి, అక్కున చేర్చుకున్నారు. శ్యామలమ్మ ఆశ్రమం నందు సేద తీరుతూ వసతి పొందు తున్నారు. ఈమెకు సంబంధించిన వారు ఎవరైనా ఉంటే క్రింది నెంబర్లకు . 913300633394938718844 ను సంప్రదించాలని కోరు తున్నారు. ఈ సందర్భంగా కవిత రాణి, డాక్టర్ జి వి ఎస్ బాబులు మాట్లాడుతూ సకాలంలో వృద్ధురాలైన శ్యామలమ్మ ను మన సంస్థలో చేర్పించి న బాలజ్యోతి కి, బషీర్ అహ్మద్ ఖాన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

13.07_Thur-Tharanam 1-8.qxd 7/12/2024 6:17 PM Page 7



# పట్టణంలో పర్యటించి ప్రజా సమస్యలపై ఆరా తీసిన రాష్ట్ర మంత్రి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి



అన్నమయ్య జూలై 12(తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోనిప్రకాష్ నగర్ లో నీటి కుంట వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మహిళలు సోషల్ మీడియా ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన మంత్రి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన సోదరుడు రాహుల్ రెడ్డి ని ఆదేశించారు.మున్సిపల్ కమీషనర్ వాసుబాబు తో కలసి రాహుల్ రెడ్డి సదరు ప్రాంతాన్ని పరిశీలించి,శాశ్వత పరిష్కరణ కొరకు 100 మీటర్లు మురుగు కాలువ నిర్మించాలని తెలుసుకొని వెంటనే అంచనాలు తయారు చేసి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.వెంటనే స్పందించడం పట్ల మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.బేతల్ కాలనీ దివ్య తేజ స్కూల్ వద్ద కరెంట్ స్తంభం రోడ్డుకు అడ్డుగా ఉందని స్థానికులు తెలుపగా వెంటనే పరిశీలించి మార్చాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు సూచించారు.ఈ పర్యటన లో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున,సచివాలయ సిబ్బంది శివాజీ,రమేష్ రెడ్డి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో వేడుకగా బి ఎస్ రావు వర్ధంతి వేడుకలు



రాజంపేట. జూలై 12 (తరుణం ప్రతినిధి) రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ఏజీఎం రమణయ్య ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ఆకేపాటీ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత బిఎస్ రావు మొదటి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని శ్రీ చైతన్య విద్యాసంస్థను స్థాపించి నేడు విద్యారంగంలో అగ్రగామిగా నిలిపారన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులు ఎంతోమంది శ్రీ చైతన్యలో విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయికి ఎదిగారన్నారు. వారి ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్చార్జి శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

## -విద్యార్థులకు ఎన్నికల ప్రాముఖ్యతను గురించి వివరించిన ఏ.జి.యం




కడప చిన్న చౌక్ జూలై 12 (తరణం విలేకరి)కడప పట్టణంలోని పక్కీరు పల్లి లోని నారాయణ విద్యాసంస్థ లో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థులకు ఎన్నికల ప్రాముఖ్యతను గురించి ఏ జి.యం చెన్నకేశవరాజు వివరించారు.ఇందులో భాగంగా ఏ.జి.యం చెన్నకేశవరాజు తన అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఎన్నికల ప్రాముఖ్యతను గురించి వివరించారు, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్ , అకడమిక్ డీన్ యదు కృష్ణ, ఏ, ఓ విజయన , వైస్ ప్రిన్సిపాల్స్ మల్లీశ్వరీ , మనషా , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగిం చుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రాయితీ తో నాణ్యమైన బియ్యం మరియు కందిపప్పు అమ్మకాలు.

## ప్రజలకు అందుబాటులో ప్రత్యేక కౌంటర్లు.

## ఒకరికి కిలో కంది పప్పు, ఐదు కిలోల బియ్యం.

మదనపల్లి జులై 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) బహిరంగ మార్కెట్ లో నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతు సామాన్యులు కొనుగోలు చేసి తినలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో తక్కువ ధరలకు నాణ్యమైన ప్రధాన నిత్యావసర సరుకులైన బియ్యం మరియు కందిపప్పులను ప్రజలు కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంచాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణం లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడమైనదని అన్నమయ్య జిల్లా పౌర సరఫరాల శాఖ, కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మదనపల్లి లో శ్రీ రాధాకృష్ణ ట్రేడర్, అప్పారావువీది, శ్రీ లక్ష్మి నరసింహ జనరల్ స్టోర్, అప్పారావువీది, రాజేశ్ ట్రడర్స్ అప్పారావు వీది, నవ్య జనరల్ స్టోర్, అప్పారావు వీది, విష్ణు ట్రేడర్, అప్పారావు వీది, బాలాజి ట్రేడింగ్ కంపెనీ, అప్పారావువీది, ది ఏపిఐబిసి బిల్డింగ్ డి. మార్ట్ ఏదురుగా సిటీయం రోడ్డు మదనపల్లి, డి మార్ట్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, మదనపల్లి, రిలయన్స్ స్టోర్ ఎస్ బి ఐ కాలనీ , మదనపల్లి, రిలయన్స్ స్టోర్, మల్లికార్జున సర్కిల్, మదనపల్లి. రిలయన్స్ స్మార్ట్ స్టోర్ బసినికొండ, పుంగనూరు రోడ్, మదనపల్లి. విశాల్ మెగా మార్ట్ మదనపల్లి నందు బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం ఫైన్ రకం (స్టీము రైస్)రూ.55.85 పై లు ఉండగా రూ.49 లకు మరియు ఫైన్ రకం (రా రైస్) ప్రస్తుతం రూ.52.40 పై.లు ఉండగా రూ.48 లకు మరియు దేశవాళి కందిపప్పు ప్రస్తుతం రూ. 174లు ఉండగా రూ. 160 లకు సదరు ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ నెల 11 వ తేది నుండి ప్రజలకు అందు బాటులో విక్రయించడం జరుగు తుందని తెలిపారు. కావున సరుకులు అవసర మైన వారికి ఆధార్ కార్డు పై మనిషికి ఒక్కంటికి ఒక కేజీ కందిపప్పు, 5 కేజీలు బియ్యం , చొప్పునవిక్రయించ బడునన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోన వలసినదిగా కోరారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు వర్ధంతి వేడుకలు

నెల్లూరు జూలై 12(తరణం బ్యూరో )వెంకటగిరి పట్టణం లో రాజా వీధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల నందు జిల్లా ఏజీఎం నర్రా శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డా. బిఎస్ రావు వర్ధంతి పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బిఎస్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కొంతసేపు మౌనం పాటించారు. ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.డాక్టర్ బీఎస్ రావు పూర్తి పేరు బొప్పన సత్యనారాయణరావు. గుంటూరు మెడికల్ కాలేజీలో మెడిసిన్ చదివిన బిఎస్ రావు లండన్ లో ఎం ఆర్ ఎస్ హెచ్ చదివారు. అక్కడే ఇంగ్లండ్ లో ప్రాక్టీస్ ప్రారంభించారు. ఆ తర్వాత కొంత కాలం ఇరాన్ లో వైద్య సేవలు అందించారు. ఆయన భార్య ఝాన్సీ లక్ష్మీబాయి కూడా వైద్యురాలే. భార్య భర్తలిద్దరు విదేశాల్లో మెడిసిన్ ప్రాక్టీస్ అనంతరం 1986లో దేశానికి తిరిగి వచ్చారు.1986లో శ్రీచైతన్య విద్యాసంస్థలను ప్రారంభించి, వాటిని అగ్రపథంలో నడిపించారు. విజయవాడలోని పోరంకిలో బాలికల జూనియర్ కళాశాలతో ఆయన విద్యా సంస్థల ప్రస్థానం ప్రారంభమైంది. ఆపై అంచెలంచెలుగా ఎదిగి, తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్, ఎంసెట్,ఐఐటి, నీట్ ప్రోగ్రాంలకు కేరాఫ్ అడ్రస్ గా శ్రీచైతన్యను మార్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తర్వాత ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, ఛండీఘర్, రాంచీ, బొకారో, ఇండోర్ లలో బ్రాంచ్ లు నెలకొల్పారు. కర్ణాటకలో బెంగళూరు, గంగావతి, రాయచూరులలో ఎన్నో బ్రాంచులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం శ్రీచైతన్యకు 321 జూనియర్ కాలేజీలు, 322 టెక్నో స్కూళ్లు, 107 సి బి ఎస్ ఈ స్కూళ్లు ఉన్నాయి. ప్రస్తుతం శ్రీచైతన్య విద్యాసంస్థల్లో 8 లక్షల యాభై వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఎంచుకున్న రంగంలో ఉన్నతస్థానానికి చేరడానికి విశేషకృషి చేశారు బిఎస్ రావు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీన్ చంద్రశేఖర్, ప్రైమరీ ఇంచార్జ్ దివ్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్, శ్రీలక్ష్మి రికార్డ్ అసిస్టెంట్ సతీష్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





# అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజ్ లను పరిశీలించిన ఎమ్మెల్యే.

## ప్రజలకు సౌకర్యవంతంగా డ్రైనేజీలు ఉండాలి.



కమలాపురం, జులై 12(తరణం విలేఖరి)కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లను కమలాపురం నియోజ కవర్గ శాసన సభ్యులు పి. క్రిష్ణచైతన్యరెడ్డి పరిశీలించారు. డ్రైనేజీ కాలువల లోపాలను సరిదిద్ది మురికి నీరును నిలువ లేకుండా చూడాలని అధికారులకు సూచించారులింక్ చేయకుండా, పెండింగ్లో ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కమలాపురం పట్టణంలో పందుల బెడద ఉ



ఒడకూడదని నగర పంచాయతీ అధికారులను ఆదేశించారు.ఆయా ప్రాంతాల్లోని ప్రజలను ఎమ్మెల్యే ఆప్యాయతగా పలకరిస్తూ, వారి సమస్యలను వింటూ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట టిడిపి యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు ఖాదరభాష, దివాకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, దాది రామయ్య, ఎర్రబెల్లి చిన్న సుబ్బారెడ్డి, జంపాల నరసింహారెడ్డి, శ్రీకాంత్ రాయల్ పలువురు టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ దృష్టికి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు

(అనకాపల్లి.జూలై12,తరణం ప్రతినిధి)భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టి పెండింగ్ క్లెయిమ్స్ నిధులు మంజూరు చేసి కార్మికులు ను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ జనసేన ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ ను కోరారు.శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో కార్మికులు ప్రతినిధి బృందం తో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, సంక్షేమ పథకాలు అమలు, జీ.ఓ.17 ద్వారా నిధులు వేరే ప్రభుత్వ అవసరాలకు మళ్లింపు,నవరత్నాల పేరుతో సంక్షేమ బోర్డు పథకాలు జగన్మోహన్ రెడ్డి నిలిపివేసి కార్మికుల పొట్టలు కొట్టిన తీరు వివరించారు.సంక్షేమ బోర్డును పునరుద్ధరించి,పెండింగ్ లో 46 వేల క్లెయిమ్స్ నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.దారిమళ్లించిన నిధులను రికవరీ చేసి బోర్డు అకౌంట్ లో జమ చేయాలని, సంక్షేమ బోర్డు సక్రమంగా పనిచేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని,ఆయా కమిటీల్లో కేంద్రస్థాయి కార్మిక సంఘాలసభ్యులను నియమించాలని కోరారు,ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వినతి పత్రంలో ఉన్న సమస్యలను డిప్యూటీ సి.ఎం.దృష్టిలో పెట్టి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఆలం శంకర్,నగిరి రామారావు, బండారు వెంకటేష్, మొల్లేటి ఈశ్వరరావు,తోట సత్తిబాబు,పెద్ది శెట్టి దుర్గ, వెందురుపర్తి మాణిక్యలరావు, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయ విజ్ఞాన సదస్సు





కడప, జూలై 12 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి- కె ప్రత్యూష కుమారి సూచనల మేరకు ట్రైనీ న్యాయమూర్తులు ఎం. చంద్రశేఖర్ రెడ్డి మరియు కంది సురేంద్రారెడ్డి కడప నగరం లో ఉన్న మహిళా కారాగారంను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాన్ ఇండియా ప్రచారం 2024 లో భాగంగా జైళ్లలో ఉన్న బాల నేరస్తులను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశము అని అన్నారు. ఈ పాన్ ఇండియా ప్రచారం -2024 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైలుల నందు నిర్వహిస్తారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, ఉచిత న్యాయ సహాయము, న్యాయ సహాయము రక్షణ సలహా వ్యవస్థ ను, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. అనంతరం ఖైదీల భోజనాలను పరిశీలించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ కృష్ణవేణి, డిప్యూటీ జైలర్, మహిళా పారా లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది, మహిళ ఖైదీలు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి




కడప, జూలై 12 (తరణం ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి- కె ప్రత్యూష కుమారి సూచనల మేరకు ట్రైనీ న్యాయమూర్తులు ఎం. చంద్రశేఖర్ రెడ్డి మరియు కంది సురేంద్రారెడ్డి "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు రోడ్ షో/ర్యాలీ రిమ్స్ పోలీస్ స్టేషన్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు జరిపారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రామచంద్ర, సబ్ ఇన్స్పెక్టర్ నారాయణ, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ యోగ, కోర్టు కానిస్టేబుల్ రామయ్య, ఇతర కానిస్టేబుళ్లు, పార లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఏర్పాటు చేస్తాం

## - సుగవాసి

ఒంటిమిట్ట జూలై 12 తరణం విలేఖరి మారుమూల ప్రాంతముగా ఉన్న చింతరాజు పల్లి పంచాయతీలో రానున్న ఐదు సంవత్సరాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం ఒంటిమిట్ట మండల పరిధిలోని చింతరాజుపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకటరమణ నాయుడు,ఒంటిమిట్ట మండలం మాజీ ఎంపీపీ బొడ్డే లక్ష్మీనారాయణ నాయుడు, సిద్ధవటం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రాసాల నరసింహనాయుడు ( పుల్లారెడ్డి) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. వారు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం కు శాలువా కప్పి, పుష్ప మాల వేసి ఘనంగా సత్కరించారు. పుష్పాలు చల్లుతూ బాణా సంచా పేలుస్తూ డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు. చింతరాజు పల్లి పంచాయతీలో వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని, ఏవైనా తేలు, పాము కుట్టి ప్రమాదం సంభవించినప్పుడు సుదూర ప్రాంతాలకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బాలసుబ్రమణ్యం దృష్టికి ఒంటిమిట్ట మండలానికి చెందిన మాజీ ఎంపీపీ బర్డే లక్ష్మీనారాయణ నాయుడు తీసుకువెళ్లారు. ఆన్ లైన్ లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ ప్రతినిధి బర్డే వెంకటరమణ నాయుడు తెలిపారు. ఆయన వెంటనే స్పందించి రానున్న ఐదు సంవత్సరాలలో చింతరాజు పల్లి పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రముఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉండి వారి శ్రేయస్సుకు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.



తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే సగం బలం అని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం ఆలుపెరుగని కృషి చేయాలని అన్నారు. పార్టీలో ఎవరికి తగిన గుర్తింపు వారికి ఉంటుందని, దానిపై ఎటువంటి అపోహలు అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ ( అజయ్), కదిరయ్య, తాతయ్య, మీనిగ వెంకటసుబ్బయ్య, గురిగింజ గుంట శివ, గురిగింజగుంట కృష్ణప్ప, గొల్ల నడిబయ్య, గొల్ల ఓబులేసు, పేరుగారి కదిరయ్య, కుమ్మతి వెంకటరమణ, కుమ్మతి చలపతి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లస్టర్ ఇంచార్జి ఎస్ వి రమణ,, పత్తి సుబ్బరాయుడు, ముద్దు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ భాష, బొమ్మ సుధాకర్ రెడ్డి, కమతం చంద్రమౌళి నాయుడు, కమతం రమేష్ నాయుడు, కమతం చంద్రశేఖర్ నాయుడు,, చింతరాజుపల్లి గ్రామపంచాయతీకి చెందిన టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పామాయిల్ బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తా

## -ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు జూలై 12(తరణం ప్రతినిధి)పొగాగు కు కొబ్బరికి బోర్డులు ఉన్నట్లుగా, పామాయిల్ బోర్డు ఏర్పాటుకు కృషిచేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ కార్యాలయంలో జరిగిన పామాయిల్ రైతుల సమావేశంలో మాట్లాడుతూ పామాయిల్ కు బేసిక్ ధారగా రూ 17,000/-లు నిర్ణయించమని కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదామన్నారు. ఆ ధర నుండి ప్రతి సంవత్సరం మరింత ధర లభించేలాగా ప్రయత్నిస్తానన్నారు. పోలవరం తర్వాత పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారం చేయడమే తన అజెండాగా పెట్టుకున్నానన్నారు.పామాయిల్ రైతులకు మేలు చేయటానికి ఎక్కడికైనా, ఎంతవరకైనా వస్తానన్నారు. రాష్ట్రంలో జలశక్తి ప్రాజెక్టులు నేనే చూస్తున్నాను. చింతలపూడి లిఫ్ట్ ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్నారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి పామాయిల్ రైతులకు ధరల ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు. ఈ సారి మీటింగ్ ప్రభుత్వ అధికారులతో కలిపి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి పామాయిల్ రైతుల రాష్ట్ర అధ్యక్షులు బొబ్బర వీర రాఘవరావు , జాతీయ కార్యదర్శి క్రాంతికుమార్ రెడ్డి, పెదవేగి ఆయిల్ ఫెడ్ అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, నవభారత్ అధ్యక్షులు ఆచంట సూర్య నారాయణ గాడ్రేజ్ అధ్యక్షులు చింతమనేని హనుమంతరావు పామాయిల్ రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం

## క్యూర్ హాస్పిటల్స్ వైద్యులు డా.పార్థసారథి

కడప , జూలై 12 (తరణం విలేకరి)ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు క్యూర్ హాస్పిటల్స్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కీళ్లు, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కె.పార్థసారధి తెలిపారు. శుక్రవారం నగరంలోని నాగరాజు పేటలో ఉన్న క్యూర్ హాస్పిటల్స్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కీళ్ల నొప్పులతో బాధపడుతున్నవారు ఈ శిబిరానికి రావాలన్నారు. ఈ శిబిరానికి విచ్చేసే వారిని ఉచితంగా తాను పరీక్షించి తగు వైద్య సలహాలు, సూచనలు అందజేస్తానని తెలిపారు. కీళ్ల ఎముకలు, నరాలు, వెన్నెముక సంబంధిత వ్యాధులకు తగు చికిత్సలు అందజేయడం జరుగుతుందన్నారు. క్యూర్ హాస్పిటల్స్ లో భుజము, మోకాలి కీళ్ళు అరిగిన వారికి ఇంజక్షన్ ద్వారా సత్వర ఉపశమనం కల్గిస్తామని చెప్పారు.అలాగే ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వై. చంద్రమౌళి బిపి,షుగర్, జ్వరాలు తదితరాలతో బాధపడే వారిని ఉచితంగా పరీక్షించి



తగు చికిత్సలు అందజేస్తారన్నారు. ఆయాసం, ఉబ్బసం, వాంతులు, విరేచనాలు, గుండెనొప్పి ఊపిరితిత్తుల ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని ఉచితంగా పరీక్షిస్తారన్నారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు 9553102102 అనే నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు

# సీఎం రమేష్ కు ఘన స్వాగతం పలికిన ఒంటిమిట్ట టిడిపి నేతలు



ఒంటిమిట్ట జూలై 12 తరణం విలేఖరి కడప ఎయిర్ పోర్ట్ లో అనకాపల్లి బిజెపి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కు ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నాయకులు శాలువా కపి గజమాల వేసి శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మిక మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, మోదుగల నరసింహులు, మామిళ్ళ శ్రీహరి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ బిల్లా లక్ష్మి నరసయ్య, దున్నుతల రఘురామిరెడ్డి, రేవిళ్ల బాల మునయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, మామిళ్ళ రామకృష్ణయ్య, చెర్లోపల్లి రమణారెడ్డి, మలకాటి పల్లి శ్రీనివాసులు రెడ్డి, పసుపులేటి వెంకటరమణ, వినోద్ రెడ్డి, చిన్న కొత్తపల్లి మధుసూదన్, మునగపాటి రమణ, సయ్యద్ చాంద్ భాష, ఒంటిమిట్ట మండలానికి చెందిన తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన మాధవరం విద్యార్థి

ఒంటిమిట్ట జూలై 12 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరం కు చెందిన ఎన్ రెడ్డయ్య అనే విద్యార్థి ట్రిపుల్ ఐటి ఇడుపులపాయ కు ఎంపిక అయ్యారని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్ తెలిపారు. వారు శుక్రవారం పాఠశాలలో విద్యార్థికి అభినందన సభను నిర్వహించారు. వారు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థికి ట్రిబుల్ ఐటీ లో సీటు దక్కడం గర్వకారణంగా ఉందని అన్నారు. వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లోని బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.